## ఫూట్ పాత్ అక్రమణల తొలగింపు

రాజేంద్రనగర్,గ్రేటర్ హైదరాబాద్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు.వట్టేపల్లి రైల్వే గేటు నుంచి శాస్త్రిపురం వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ లను ఆక్రమించి చేపట్టిన రేకుల షెడ్లు , డబ్బాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఫుట్ పాత్ ఆక్రమనలతో రోడ్డు చిన్నగా మారి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుండటంతో డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాలతో రంగంలోకి దిగిన సిబ్బంది టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ కూల్చివేతలు చేపట్టారు.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.LL.B

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 10-11-2024 సంపుటి : 06 సంచిక : 44 పేజీలు : 8 వెల : రూ 3-00


# రాష్ట్ర పర్యాటక రంగంలో అద్భుత ఆవిష్కరణ "సీ ప్లేన్"





**రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీ ప్లేన్ పర్యాటకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**మార్చి నుంచి పర్యాటకులకు సీప్లేన్ అందుబాటులోకి తెస్తాం**

**పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హోదా ఇచ్చాం**

**శ్రీశైలం మాస్టర్ ప్లాన్ కొరకు మంత్రుల మాస్టర్ తో కమిటీ**

**శ్రీశైలం ప్రెస్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**









శ్రీశైలం, నవంబర్ 09:-రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో "సీ ప్లేన్" ప్రవేశపెట్టడం అద్భుతమైన ఆవిష్కరణ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.శనివారం శ్రీశైలం పాతాళగంగ రోప్ వే ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... శ్రీశైలం ఇదోక దివ్య క్షేత్రం. పరమశివుని 12 జ్యోతిర్లింగాలలో శ్రీశైలం ఒకటి. ఈరోజు ఒక ముఖ్యమైన సీప్లేన్ కార్యక్రమం ఇక్కడ ప్రారంభించడం జరిగింది. ఇది చాలా అదృష్టంగా భావిస్తున్నా. ఇదొక వినూత్నమైన కార్యక్రమం. ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం వరకు సీప్లేన్లో ప్రయాణం చేయడం అద్భుతంగా ఉంది. శ్రీశైలం దక్షిణ భారతదేశంలో ఈ ప్రముఖ దేవాలయాన్ని దక్షిణకాశీగా పిలుస్తారు. మల్లికార్జునస్వామి భ్రమరాంబదేవి స్వయంభువులుగా కొలువై ఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం విశ్వాసం. ఇక్కడ దర్శనం చేసుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి వస్తుంది. పరమ పవిత్రమైన విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో సీ ప్లేన్ ప్రారంభమై... మరొక దివ్య క్షేత్రం శ్రీశైలంలో దిగడం అదృష్టంగా భావిస్తున్నాం.

ఒక మంచి ప్రదేశం ఒక అద్భుతమైన దృశ్యాలు చూస్తూ 40 నిమిషాల్లో విజయవాడ నుండి శ్రీశైలం చేరుకున్నాం. హెలికాప్టర్లు విమానాల్లో తిరిగిన దానికన్నా నాకు ఇది ఒక కొత్త అనుభూతి.శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకునేందుకు.. సాధారణ రోజుల్లో ఒక 25 వేల మంది వస్తున్నారు. వీకెండ్స్ లో అయితే 70 వేల వరకు, ముఖ్యమైన రోజులలో 1.50 లక్షల మంది సందర్శకులు వస్తున్నారు. ఇక్కడ పర్యటకానికి చక్కటి వనరులున్నాయి. ట్రాఫిక్ జాము, రోడ్లు సరిగా లేని పరిస్థితి, రెండు మూడు రోజులు ఉ ఒడడానికి వసతి ఇబ్బందులు ఉన్న పరిస్థితి. వీటిని అధిగమించి ఒక దివ్య క్షేత్రంలో ఒక అనుకూలమైన ప్రదేశం ఇది. పర్యాటక రంగాన్ని ప్రమోట్ చేయాలి. తుమ్మల బైలు టైగర్ సఫారీ తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. శ్రీశైలం అడవి ప్రాంతం వన్యప్రాణుల అభయారణ్యంలో ఉంది. ఇక్కడ పులులు, చిరుతపులులు ఇతర అడవి జంతువులు చాలా ఉన్నాయి. పర్యాటకులకు ఆసక్తి కలిగిస్తాయి. శ్రీశైలం డ్యాం నిండినప్పుడు నీరు వదిలితే పర్యాటక విహార యాత్రలో ఇదొక ఆహ్లాదకరమైన సన్నివేశం. దట్టమైన అడవుల మధ్యలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక్కడ అక్కమహాదేవి గుహలు, చెంచుమహాలక్ష్మి గుడి, మ్యూజియం, సాక్షి గణపతి గుడి, శివాజీ గుడి లాంటి ఎన్నో క్షేత్రాలు కలిపి శ్రీశైలంలో పర్యాటకం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి. ఇలాంటి వాతావరణం మరెక్కడా దొరకదు. తిరుమల, శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రాలు ప్రశాంత వాతావరణంలో ప్రకృతి ఒడిలో జీవిత కాలాన్ని మరింత పెంపొందిస్తాయి.2014-15 లో రూ. 47 కోట్లతో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని ముందుకు వెళ్లాం. రథాలు తిరగడానికి రోడ్లు వెడల్పు చేసాం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేశాం. రోప్ వే తీసుకొచ్చాం. కానీ గత ఐదు సంవత్సరాలు అభివృద్ధి సాగలేదు.దోర్నాలలో నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఉంది. అక్కడ జంగిల్ హోం కాటేజ్ లు అడ్వెంచర్ కార్యక్రమాలు ఎడ్యుకేషన్ నేచర్ పార్క్, కిడ్స్ పార్క్, మినీ జిమ్, ఆర్చరీ లాంటి అనేకమైన కార్యక్రమాలు ఉన్నాయి. ప్రకృతి పరంగా అనేక కార్యక్రమాలు చేయడానికి అనుకూలమైన ప్రదేశం ఇది. తుమ్మలబైలు నల్లమల జంగిల్ సఫారీ.తుమ్మలబయలు, రోళ్లమడుగు లోని జంగిల్, టైగర్ సఫారీ లాంటి నిర్మాణాలు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మరింత పర్యాటక, ఆధ్యాత్మిక శోభను అందిస్తామన్నారు.నల్లమల అభయరణ్యంలో ప్రకృతి ఒడిలో, వన్యప్రాణులను సంరక్షించుకుంటూ.. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం.శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కమిటీ ఏర్పాటు చేస్తాం. మంత్రులు పవన్, ఆనం, దుర్గేశ్, జనార్ధన్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేస్తాం. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అటవీ, దేవాదాయ శాఖ సలహాలు తీసుకుని వీలైనంత త్వరగా నివేదిక తెప్పించుకొని ముందుకెళ్తాం. శ్రీశైలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

సున్నిపెంట ప్రాంతాన్ని కూడా మంచి నివాస యోగ్యమైన ప్రాంతంగా, ఎడ్యుకేషన్ హబ్ గా.. అభివృద్ధి చేస్తాం. శ్రీశైలం తోపాటు.. 13వ శతాబ్దం నాటి గ్రాండ్ కెనాన్ ఆఫ్ ఇండియాగా ప్రపంచ ప్రసిద్ధి ప్రాంతం అయిన గండికోటను.. మరింత అభివృద్ధి చేస్తాం. ద్రావిడ ఇండో ఇస్లామిక్ పర్షియన్ వాస్తు కలలకు మారుపేరు అయిన గండికోటలో.. సాహస కార్యక్రమాలకు మంచి అవకాశాలు ఉన్నాయి. కేంద్ర పర్యాటక శాఖ సహకారంతో.. గండికోట పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. గండికోట ప్రపంచంలోనే టాప్ 10 లో ఉంది. గండికోటను అభివృద్ధి చేస్తే సుందర పర్యాటక ప్రాంతంగా మారుతుంది. గండికోటలో కూడా సీప్లేన్ కార్యకలాపాలు ఉ ఒడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమరావతి- శ్రీశైలం వరకు ఇవాళ సీప్లేన్ ట్రయల్ రన్ జరిగింది.. మార్చి నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తాం. కేంద్ర సహకారంతో సీప్లేన్ కార్యకలాపాలు విస్తృతం చేస్తాం. పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చాం. గండికోట, శ్రీశైలం, లంబసింగి, ఋషికొండ, కాకినాడ, తిరుపతి.. ఇవన్నింటినీ కూడా కలుపుతూ టూరిజంను అభివృద్ధి చేయగలిగితే.. రాష్ట్రాన్ని టూరిజం పరంగా.. ప్రపంచానికే ఒక డెస్టినేషన్ గా తయారు చేయవచ్చు. రాబోయే రోజుల్లో పర్యాటకం కోసం మనం వేరే ప్రాంతాలకు పోవడం కాకుండా.. వేరే ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. రాష్ట్రాన్ని ఒక టూరిజం డెస్టినేషన్ గా తయారు చేస్తాం నా జీవితంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా.. బాధ్యతలు చేపట్టడం జరిగింది. మొన్నటి వరకు రాష్ట్రలో జరిగిన పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని శాఖలు, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. మొత్తంగా విధ్వంసం జరిగింది. బ్రాండ్ ఏపీ ఇమేజ్ దెబ్బతింది. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు గెలవాలని ఆశించాం. ప్రజలు గెలిచారు.

## నాలుగు నెలల్లోనే సీ ప్లేన్ సేవలు

**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**

అమరావతి, నవంబర్ 9 : మరో 3-4నెలల్లో ఏపీలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. సీ ప్లేన్ కార్యక్రమం షో ఆఫ్ ప్రోగ్రామ్ లా కాకుండా అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో సీ ప్లేన్ ప్రయాణం తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ఓ సవాల్ గా తీసుకున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారూ సీ ప్లేన్ ప్రయాణం వినియోగించేలా ధరలు ఉంటాయని తెలిపారు. ఇందుకనుగుణంగా నిర్వాహకలకు తగు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. ఏపీలో 4 రూట్లలో సీ ప్లేన్ ప్రయాణం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వైబులిటీ గ్యాప్ ని ఫిల్ చేసేందుకు ఉడాన్, టూరిజం శాఖలతో సమన్వయ పరుచుకుంటు న్నామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా సీ ప్లేన్ ధరలు ఉంటాయని స్పష్టం చేశారు. పర్యాటక రంగం కూడా గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సీ ప్లేన్ పట్ల సానుకూలంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. సీ ప్లెయిన్స్ ఆపరేటింగ్‌కి కేవలం రెండు కిలోమీటర్లు వాటర్ ఉంటే సరిపోతుందన్నారు. ఎయిర్ పోర్ట్స్ లేని ప్రాంతంలో సీ ప్లేన్స్ బాగా ఉపయోగపడతాయని కామెంట్స్ చేశారు.



# 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ

**దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్**

**ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు**

**మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు**



ముంబై,నవంబర్9(ఆర్ఎన్ఎ): ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యాంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కి బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

## ఈనెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..

**అదే రోజు మంత్రి వర్గ సమావేశం**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. నాలుగు నెలల క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం మొదటిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ప్రస్తుత ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ నవంబర్ చివరితో ముగియనుండడంతో సమావేశాల తొలిరోజే సమగ్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బడ్జెట్ సమర్పణ తరువాత, అసెంబ్లీ సమావేశాలు కనీసం పది రోజుల పాటు కొనసాగుతాయని భావిస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనతో పాటు వివిధ బిల్లులను ప్రవేశపెట్టి సమావేశం ఆమోదం పొందనుంది.కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత, ఆర్థిక పరిస్థితి క్షీణించడంతో జూలైలో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, నవంబర్ వరకు నాలుగు నెలల పాటు గవర్నర్ తాత్కాలిక బడ్జెట్‌కు ఆమోదం తీసుకున్నారు.సమావేశాల ప్రారంభం కంటే గంట ముందు మంత్రి మండలి ప్రత్యేక సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబుఅధ్యక్షతన నిర్వహించనుంది. మంత్రి వర్గ సమావేశంలో పూర్తిస్థాయి బడ్జెట్‌కు ఆమోదం తరువాత అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టనున్నారు.

# సంపాదకీయం

ఆదివారం 10-11-2024

## పెళ్లిళ్లు... ఆలస్యమే ప్రధాన సమస్య

నిరుద్యోగం.. పడిపోతున్న రూపాయి.. ధరల పెరుగుదల.. ప్రమాదకరంగా ఆర్థిక పరిస్థితి.. అసలు ఇవేవీ సమస్యలు కావు. యువకులకు సరైన సమయంలో పెళ్లి కాకపోవడమే ఇప్పుడు అసలైన సమస్య. పెళ్లి కాని ప్రసాద్ లు పెరిగిపోతున్నారు.. ఇది ఇండియాలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉంది. ఇందుకు తగ్గట్టుగానే ప్రతి దేశంలో జనాభా తగ్గుదల కనిపిస్తుంది. ముఖ్యంగా జపాన్ లో అయితే పెళ్లి, పిల్లలు, సంసారం అనే వాటికి దూరం అయ్యారు విలాసవంతమైన జీవితాన్ని కోరుకుంటున్నారు. పెద్ద ఫ్లాటూ కారూ అంటూ ఆదాయానికి మించి ఖర్చు చేసి చివరికి పరిస్థితి చేయి దాటిపోయాక ఒత్తిడికి లోనవుతుంటారు. ఆ ప్రభావమంతా భాగస్వామి మీద పడుతుంది. గొడవలు మొదలవుతాయి. చివరికి- నీవల్లే అంటే కాదు నీవల్లే అని ఆరోపించుకుంటూ సమస్యను తెగేదాకా లాగుతున్నారు. ఇద్దరూ ఉద్యోగం చేస్తుంటే ఇంటికి రాగానే అతడు టీవీ దగ్గర కూర్చుంటాడు. వచ్చీ రావడంతోనే మళ్లీ వంటింట్లోకి వెళ్లి పనిచేయడానికి ఆమె చికాకుపడుతుంది. మాటామాటా పెరుగుతుంది. మనసు విరిగిపోతుంది. బంధం పట్ల అసంతృప్తి పేరుకుపోతుంది. చాలాసార్లు తల్లిదండ్రుల జోక్యమూ పెద్ద సమస్యగా మారుతోంది. ఇద్దరికీ ఉద్యోగం ముఖ్యం. కెరీర్‌లో పైకెదగాలని ఆశపడుతూ ఆ క్రమంలో అనుబంధానికి ప్రాధాన్యమివ్వడం లేదు. చిన్న చిన్న అభిప్రాయభేదాలొచ్చినప్పుడు కూర్చుని మనసు విప్పి మాట్లాడుకునే పరిస్థితి ఉండటం లేదు. ఇప్పటి యువతరం అలవాట్లూ కొంతవరకు కుటుంబజీవనాన్ని ఇబ్బందిపెడుతున్నాయి. ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా లేవడం, పబ్బులూ క్లబ్బులూ, సిగరెట్టూ మద్యంలాంటివీ... గొడవలకు దారితీసి చినికి చినికి గాలివానని చేస్తున్నాయి. సంబంధాలు చూసుకునేటప్పుడు చదువూ హోదా అందచందాలు లాంటివి చూస్తున్నారు కానీ కంపాటిబిలిటీ గురించి ఆలోచించడం లేదు. యువత కూడా భాగస్వామిని ఎంచుకునేటప్పుడు ఆశయాలకు ప్రాధాన్యమివ్వాలో అభిరుచులకు ప్రాధాన్యమివ్వాలో తెలుసుకోలేకపోతున్నారు. లైంగిక సమస్యలూ ఈమధ్య విడాకులకు కారణమవుతున్నాయి. సమస్యని దాచి పెళ్లి చేసుకోవడంవల్ల తర్వాత అది విడాకులకు దారితీస్తోంది. ముఖ్యంగా జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను పెళ్లి చేసుకునేందుకు కొత్త స్కీం తీసుకొచ్చింది అక్కడి ప్రభుత్వం. ఈ స్కీం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జపాన్ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని అబ్బాయిలను.. అమ్మాయిలు పెళ్లి చేసుకుంటే మన భారత కరెన్సీలో మూడున్నర లక్షల రూపాయలు ఇవ్వనున్నారు. జపాన్ దేశం కరెన్సీలో 6 లక్షల యెన్ లు.. ఈ డబ్బులు అమ్మాయిల బ్యాంక్ అకౌంట్ లో వేస్తారు. ఈ స్కీం తీసుకురావటానికి కారణం లేకపోలేదు. జపాన్ లో గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య భారీ స్థాయిలో తగ్గిపోతుంది. అందరూ పట్టణాలు, నగరాలకు వలస వెళుతున్నారు. దీన్ని అరికట్టి.. గ్రామీణ ప్రాంతాల్లో జనాభా సంఖ్య పెంచటమే ఈ పథకం ఉద్దేశం. జపాన్ దేశంలోని ఏ ప్రాంతం అమ్మాయి అయినా సరే.. గ్రామీణ ప్రాంతంలోని అబ్బాయిని మ్యారేజ్ చేసుకుని.. అక్కడే నివాసం ఉండాలి. అక్కడే పిల్లలను కనాలి అన్నమాట. దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య'' ఇవీ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ చేసిన వ్యాఖ్యలు. సహజంగా ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు వరాలు ఇస్తుంటాయి. అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తుంటాయి. సంక్షేమ మంత్రాన్ని పటిస్తుంటాయి. ఉచితాల తాయిలాలను వేస్తుంటాయి. కానీ, ఇదంతా రొటీన్ అయిపోయింది. ఇలాంటి సమయంలో మన దేశం ఎదుర్కొంటున్న అసలైన సమస్యను శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ తెరపైకి తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రత్యర్థి పార్టీల మీద విమర్శలు చేయకుండా.. అసలైన సమస్యను ప్రస్తావించారు. "వయసు వచ్చిన యువకులకు పెళ్లి చేస్తానని.. జీవన ఉపాధిని కూడా కల్పిస్తానని'' ఆయన ఎన్నికల ప్రచారంలో చెప్పడం దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతోంది. నిజానికి దేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. ఆర్థిక అంతరం పెరిగిపోయింది. ఇంకా చెప్పాలంటే అనేక సమస్యలు ఉన్నాయి. కానీ వాటన్నింటికీ మించి ఈడు వచ్చిన యువకులకు పెళ్లిళ్లు కాకపోవడం అనేది అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలలోనే ఈ సమస్య లేదు. ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఈ సమస్య ఉంది. కేవలం ఆదివాసి, ఆదిమ జాతులలోనే ఈ సమస్య లేదు..ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం గత 10 ఏళ్లలో పెళ్లికాని యువకుల సంఖ్య దేశంలో పెరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకప్పటిలాగా అమ్మాయిలు పెద్దల మాట విని.. వారు సూచించిన అబ్బాయిని చేసుకునే పరిస్థితి లేదని తెలుస్తోంది. "ఉద్యోగం, కెరియర్, ఆర్థిక స్థిరత్వం, దురలవాట్లు లేనివారిని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అన్ని విషయాలలోనూ ఒక స్పష్టతతో వ్యవహరిస్తున్నారు. ఒకవేళ కట్టుకున్నవాడు పెత్తనం చేసినట్టు కనిపిస్తే.. మొహమాటం లేకుండా దాంపత్యానికి వీడ్కోలు పలుకుతున్నారు. అందువల్లే చాలామందికి పెళ్లిళు కావడం లేదు. ఫలితంగా చాలామంది యువకులు ఒంటికాయ శొంఠి కొమ్ము జీవితానికి అలవాటు పడుతున్నారని'' ఆ సంస్థ తన సర్వేలో ప్రకటించింది. భ్రూణ హత్యలు పెరిగిపోవడం.. ఆడపిల్లలను ఎక్కువగా కనకపోవడం.. చాలా రాష్ట్రాలలో లింగ సమానత్వం లేకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ పథకంపై ప్రతిపక్షాలకు విమర్శలకు దిగాయి. మహిళల స్వేచ్ఛకు. సమానత్వానికి ఇది భంగం అంటూ నిరసనలకు దిగారు. ఇక అమ్మాయిలు అయితే రచ్చ రచ్చ చేశారు . మేం అంత తక్కువగా కనిపిస్తున్నామా.. మాకు స్వేచ్ఛ లేదా.. మాకు సొంత ఆలోచన లేదా.. మమ్మల్ని బానిసలుగా చూస్తున్నారా ఆందోళనలకు దిగారు. ప్రభుత్వం ఏదో అనుకుంటో.. అది మరోలా మారిపోయింది. మేం ఎవర్ని పెళ్లి చేసుకోవాలో కూడా ప్రభుత్వమే డిసైడ్ చేస్తుందా అంటూ జపాన్ అమ్మాయి గరం గరం అయ్యారు. దీంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది. ఇదేదో జపాన్ దేశానికే పరిమితం అయిన సమస్యగా చూడాల్సిన అవసరం లేదు.. ఇది భారతదేశంలోనూ ఉన్నదే. రైతు అంటే పిల్లను ఇచ్చే వారు రోజురోజుకు తగ్గిపోతున్నారు. చిన్న ఉద్యోగం అయినా అది టౌన్ లో ఉండాలి.. అబ్బాయి అక్కడే ఉండాలి అనే ఆలోచన బలంగా ఉంది అమ్మాయిల్లో.. ఇది ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని రైతు బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్య. మొత్తంగా చూస్తే శరద్ పవర్ పార్టీకి చెందిన అభ్యర్థి రాజే సాహెబ్ దేశ్ ముఖ్ రేకెత్తించిన విషయం మామూలుది కాదు. అదేదో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన స్టంట్ కూడా కాదు. ఈడొచ్చిన యువకులకు పెళ్లిళ్లు సరిగా కాకపోతే అది

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి...

**- కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్.**




విభారె న్యూస్ నవంబర్ 09 కర్నూలు జిల్లా ప్రతినిధి..ట్రాఫిక్ అవేర్ నెస్, కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ మైనర డ్రైవింగ్ చేసిన వారికి కౌన్సిలింగ్ లఘు చిత్రాల ద్వారా అవగాహన. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా మార్గదర్శకాలు,ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అన్నారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూలు కొత్తపేట దగ్గర ఉన్న ఆధునీకరించిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో ట్రాఫిక్ అవగాహన మరియు కౌన్సిలింగ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ కర్నూలు లో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రమాదాలను తగ్గించేందుకు,ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటో డ్రైవర్లు తమ భద్రతకు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆటో డ్రైవర్లందరూ తప్పనిసరిగా ఆటోల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. డ్రైవర్లు నిర్లక్ష్యపు డ్రైవింగ్, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్లు ఉపయోగించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్‌లోడింగ్ చేయడం వంటివి చేయకూడదన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఆటోలను నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు. మైనర్లు వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. ఎవరైతే లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్ల తల్లిదండ్రులను పిలిపించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చేత ట్రాఫిక్ రూల్స్ గురించి లఘు చిత్రాల ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. కర్నూలు లో 5 వేలకు పైగా ఆటోలు ఉన్నాయన్నారు. ఎవరైనా ఒక వ్యక్తి ఆటో ఎక్కడానికి చేయి చాపడంతో ఆటో వాళ్ళు వెంటనే ముందు వెనక ఆలోచించకుండా ఆటోని అక్కడనే ఆపుతున్నారన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగుజేస్తూ,వెనుకవచ్చే వారికి ప్రమాదాలకు గురిచేయకూడదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగనీయకుండా ఆటోలు నడపాలన్నారు. ప్రతి ఆటోకు పోలీసు గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్య కలాపాలు జరిగినా డయల్ 112 కు గాని, డయల్ 100 కు గాని పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కర్నూలు పట్టణ సిఐలు రామయ్యనాయుడు, నాగరాజా రావు, మురళీధర్ రెడ్డి, మధుసూధన్ గౌడ్,పవన్ కుమార్, ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్,ఆటో యూనియన్ సంఘాలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## స్థానిక అర్చకులు, వేదపండితులకే ఉద్యోగ, ఉపాధి కల్పించాలి

**--- సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి---**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 09-రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత రెండవ ఆధ్యాత్మిక ఆలయంగా విరాజిల్లుతూ, ప్రముఖ శైవక్షేత్రంగా, అష్టాదశ పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీశైలం దేవస్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేద పండితులను మాత్రమే కొనసాగించి, తెలంగాణ, తమిళనాడు, కోస్తాంధ్ర అర్చకులు, వేద పండితులను బదిలీ చేయాలని, ఆ ఖాళీ స్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితుల తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం దేవాలయ పరిధిలో మొత్తం 63 మంది అర్చకులు, వేద పండితులు ఉద్యోగం చేస్తుండగా, స్థానికేతరులు 42 మంది కాగా, స్థానిక రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితులు కేవలం 21 మంది మాత్రమే ఉద్యోగం చేస్తున్నారని ఆమె ముఖ్యమంత్రి కి వినతి పత్రం ద్వారా వివరించారు. తెలంగాణ ప్రాంతం నుంచి 19 మంది, తమిళనాడు నాడు ప్రాంతం నుంచి ఒకరు, కోస్తాంధ్ర ప్రాంతం నుంచి 16 మంది , స్థానిక రాయలసీమ ప్రాంతం నుంచి కేవలం 21 మంది ఇలా మొత్తం 63 అర్చకులు, వేద పండితులు శ్రీశైలం దేవస్థానంలో ఉద్యోగం చేస్తున్నారని వివరించారు. ఇతర ప్రాంతం వారి వల్ల స్థానిక రాయలసీమ రీజన్ అర్చకులు, వేద పండితులకు అన్యాయం జరుగుతుందని, శ్రీశైలం దేవస్థానంలో స్థానిక రాయలసీమ అర్చకులు, వేద పండితులకే ఉద్యోగం కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులను కోరారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలి..

**- ముఖ్యమంత్రికి ఆప్టా వినతి..**

విభారె న్యూస్ నవంబర్ 09 కర్నూలు జిల్లా ప్రతినిధి..ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ల కు ఓటు హక్కు కల్పించాలని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ జి ఎస్ గణపతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి లేఖ రాశారు. ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 ప్రకారం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించలేదు. 1950 సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల యొక్క విద్యా అర్హతలు చాలా తక్కువ స్థాయిలో కలిగి ఉండేవారు. ఇప్పుడు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు చాలా వరకు గ్రాడ్యుయేషన్ , పోస్ట్ గ్రాడ్యుకేషన్, పీహెచ్డీలు కూడా పూర్తి చేసిన వారు వున్నారు. మారుతున్న కాలం నకు అనుగుణంగా ప్రభుత్వం వెంటనే ఈ విషయమై ఆలోచించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 కి సవరణలు చేయవలసిన అవసరం ఉంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల లో పని చేసే వారికి ఓటు హక్కు కల్పించాలని ఆప్టా నాయకత్వం కోరుతున్నారు,ఇదే ఎస్జీటీకి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్నదని, అలాగే ఇదే ఎస్జీటీ మూడు సంవత్సరాలు హై స్కూల్లో పనిచేస్తే ఉపాధ్యాయ ఎమ్మెల్సీఓటు హక్కు లభిస్తుందని కావున ముఖ్యమంత్రి ఈ విషయమై ఆప్టా విన్నపాన్ని మన్నించి రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై తీర్మాన చేసి కేంద్రానికి పంపించి అక్కడ ఉన్న కూటమి పార్టీల ఎంపీలతో పార్లమెంట్లో తీర్మానం చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆప్టా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోరుచున్నారు.

## వైసీపీ సోషల్ మీడియా ను టార్గెట్ చేస్తున్నారు

**---మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 09-రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధులపైన పోలీసులు చేపడుతున్నఅక్రమ అరెస్టులకు నిరసిస్తూ రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో వైఎస్సార్సీపీ నాయకులు,మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలిసి జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసేకార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ మేరకు శనివారం నంద్యాల జిల్లా ఎస్పీకార్యాలయంలో ఏఎస్పీ యుగందరా బాబుకు నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడుమాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన మాజీ ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష , మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, గంగులబిజేంద్రారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులుసూర్యనారాయణరెడ్డి, శిల్పాభువనేశ్వరరెడ్డియూనస్, రామలింగారెడ్డి, శివశంకర్ ఇతర నాయకులు వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాటసానిరాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగావైఎస్సార్సీపీకి చెందిన సోషల్ మీడియా ప్రతినిధులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీ అన్న భేదం లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలనికోరారు. కేవలం అధికార పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులపై చర్యలను తీసుకోకుండా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేయడంకక్షపూరిత చర్యగా తాము భావిస్తున్నామన్నారు. వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు,కించపరిచే వ్యాక్యలు చేయడం ఎవ్వరికి తగవని అట్టివారిపై చట్టపరంగా చర్యలుతీసుకోవాలని కోరారు. కేవలం వైఎస్సార్సీపీ సోషల్ మీడియా వారినే టార్గెట్ చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్ట్ రాజకీయాలు చేయడం తగదన్నారు.

## ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తా.

**బి.ఆర్.కె. ఫౌండేషన్ మెంబర్ బోల్లెద్దుల ప్రశాంత్.**

కర్నూల్ స్పోర్ట్స్ న్యూస్ ప్రతిభ కలిగిన పేద క్రీడాకారుల కర్నూల్ పట్టణంలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో రోజులపాటు జరగనున్న ఈ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల షూటింగ్ బాల్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన బి.ఆర్.కె. ఫౌండేషన్ మెంబర్ బోల్లెద్దుల ప్రశాంత్ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ తండ్రి గారి పేరు మీదుగా అన్నదాన కార్యక్రమాలు పేద క్రీడాకారులకు వారికి అవసరమైన వస్తువులు అందజేయడానికి ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 16 జిల్లాల నుంచి పాల్గొన్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు తాము భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది జి.శ్రీధర్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించే ప్రసంగిస్తూ గెలుపు ఓటముల ను సమానంగా తీసుకోవాలని క్రీడలు నిత్య సాధనం చేయడం వలన ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుందన్నారు.

# సర్కార్ దగ్గరకు సరస్వతి పంచాయితీ

గుంటూరు, నవంబర్ 9, ఏపీ పాలిటిక్స్‌లో జనసేన మొదటి నుంచి వైసీపీనే టార్గెట్ చేస్తుంది. జగన్‌ను గద్దె దింపడమే లక్ష్యమని కూటమి ఏర్పడానికి ముందే పవన్ ప్రకటించారు. అయితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీకార రాజకీయాలకు తావు లేదని పవన్ వెల్లడించారు. అలా నాలుగైదు నెలలు పవన్ మౌనంగానే ఉన్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన మొదట్లోనే వైసీపీ మీద పవన్ ఎటాక్ స్టార్ట్ చేస్తారు అని అంతా అనుకున్నారు.అయితే పవన్ ఆ దిశగా దూకుడు ప్రదర్శించలేదుసరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ కోసం భూములిచ్చి రోడ్డునపడ్డామని రైతుల గగ్గోలు పెడుతున్నారు. 15 ఏళ్ల కిందట తమ నుంచి కొనుగోలు చేసిన భూముల్లో సిమెంటు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని చెప్పారని, అదేవిధంగా తమకు ఉపాధి కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారని సరస్వతి కోసం భూములు ఇచ్చిన రైతులు చెబుతున్నారు. కానీ, ఇప్పటి వరకు పరిశ్రమ ఏర్పాటు చేయకపోగా, తమకు ఉపాధి కూడా కల్పించలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ భూములు తమకు ఇచ్చేయాలని వారు పట్టుబడుతున్నారు. ఆ క్రమంలో తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ భూములను సందర్శించి భారీ స్కాం జరిగిందని ప్రకటించడం సంచనలంగా మారిందిసరస్వతి పవర్ ఇండస్ట్రియల్ ప్రైవేట్ లిమిటెడ్.. ఈ పేరు ఇంతకుముందు ఎవరికీ పెద్దగా తెలియదు. కానీ ఇప్పుడు ఏపీ రాజకీయాలు ఈ పేరు చుట్టూనే తిరుగుతున్నాయి. ఏపీ రాజకీయాల్లో ఈ సంస్థ షేర్లు, భూములు, పలు అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సంస్థకు చెందిన భూములపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు. దీంతో సరస్వతి సంస్థ భూముల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.కొన్ని రోజులుగా సరస్వతి పవర్ సంస్థకు చెందిన 1515 ఎకరాల భూముల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లడంతో ఇప్పుడు సరస్వతి భూములపై ఫోకస్ పెట్టారు. సరస్వతి పవర్ భూముల్లో అటవీ భూములు ఏమేరకు ఉన్నాయి? జల వనరులు ఉన్నాయా? ఉంటే పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారు అనే దానిపై ఉప ముఖ్యమంత్రి పవన్ ఆరా తీస్తున్నారు.పల్నాడు జిల్లా దాచేపల్లి, మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీ భూములు ఉన్నాయని ప్రచారం జరగడంతో.. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్.. ఆ భూములపై నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారులను, పల్నాడు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆ సంస్థకు చెందిన ల్యాండ్స్ లో ప్రభుత్వ భూములు, జల వనరులు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయాలని.. అలాగే అటవీ భూములు ఏ మేరకు ఉన్నాయో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని అధికారులకు స్పష్టం చేశారు.సరస్వతి భూముల్లో వాగులు, వంకలు, కొండలు ఉన్నాయని తేలడంతో .. ఆ సంస్థకు పర్యావరణ అనుమతులను ఏ విధంగా పొందారో తెలుసుకోవాలని పీసీబీకి ఉప ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఆ క్రమంలో తాజాగా మాచవరం మండలం వేమవరం గ్రామంలో సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు భూములను పవన్ కళ్యాణ్ సందర్శించారు. భూముల సేకరణపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఈ భూసేకరణపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశిస్తున్నామని, ఈ అంశాన్ని కేబినెట్‌లో లేవనెత్తుతామని పవన్ కల్యాణ్ పర్యటన అనంతరం ప్రకటించారుఆ క్రమంలో జగన్ ఇంటి ఆస్తుల పంచాయతీ రచ్చకెక్కింది. ఈ నేపథ్యంలో అందరి దృష్టి సరస్వతి పవర్ ప్రాజెక్ట్ మీద పడింది. పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి రైతుల నుంచి కారు చౌకగా భూములు తీసుకున్నారని ఆరోపణలు రావడంతో ఉప ముఖ్యమంత్రి అక్కడికి వెళ్ళడం రాజకీయంగా సంచలనం రేపింది. జగన్ సీఎం అయ్యాక 30 ఏళ్ల లీజుని 50 ఏళ్లకు పొడిగించుకున్నారని, ఆ భూములలో అటవీ భూములు ఉన్నాయని పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ అంటే భూమిలివ్వరని పవర్ ప్రాజెక్ట్ పేరుతో భూములు బలవంతంగా తీసుకున్నారని, చెప్పిన ప్రకారం పరిశ్రమ ఏర్పాటు ఏర్పాటు చేయకపోవడంతో ఆ భూములు ఎందుకు వెనక్కి తీసుకోకూడదని ప్రశ్నించారుమొత్తం మీద చూస్తే పవన్ తనదైన స్టైల్లో జగన్‌ని కార్నర్ చేస్తున్నట్లే కనిపిస్తున్నారు. అది అన్నా చెల్లెళ్ల ఆస్తి కాదని రైతులు పరిశ్రమల కోసం ఇచ్చిన భూమి అని ఆయన చెప్పడం బట్టి చూస్తుంటే ఈ భూముల విషయంలో కూటమి ప్రభుత్వం, ప్రత్యేకించి పవన్ కళ్యాణ్ సీరియస్ గా ఉన్నారని అర్థం అవుతోంది. ఈ ఎపిసోడ్‌తో జగన్ కుటుంబ వివాదాలను బజారున వేసుకుని కూటమి సర్కారుకి అస్త్రం అందించారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మరి సరస్వతి భూముల విషయంలో కూటమి ప్రభుత్వం ఏ డెసిషన్ తీసుకుంటుందో చూడాలి.

# జగన్ మళ్లీ తప్పిదాలే



## అసెంబ్లీకి గైర్హాజరు... ఎన్నికల బహిష్కరణ..

విజయవాడ, నవంబర్ 9,అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాజయం ఎదుర్కొంది వైసిపి. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం లేదు. ఇంకా జగన్ తప్పుడు అడుగులు వేస్తూనే ఉన్నారు. తాజాగా అటువంటి రెండు నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంత క్లిష్ట పరిస్థితులను ఆ పార్టీ ఎదుర్కొంటోంది.2014లో అధికారంలోకి రాకపోయినా బలమైన పార్టీగా పునాదులు వేసుకుంది వైసిపి. ఆ పార్టీ నుంచి 23 మంది టిడిపిలోకి ఫిరాయించినా లెక్క చేయలేదు.వెన్ను చూపలేదు.అదే దూకుడుతో ముందుకు సాగింది.అధికార పక్షం పై ఫైట్ చేసింది.అంతులేని విశ్వాసంతో 2019 ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసి అధికారాన్ని అందుకుంది. కానీ 2024 ఎన్నికల్లో అధికారాన్ని పదిల పరుచుకోవాలని చూసింది. కానీ నిరాశ ఎదురయింది. దారుణ ఓటమిని మూటగట్టుకుంది.అయితే గత అనుభవాల దృష్ట్యా పోరాట బాట పట్టాల్సిన జగన్.. తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు.రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించారు జగన్.అంతటితో ఆగకుండా శాసనసభ సమావేశాలకు హాజరు కాకూడదని నిర్ణయం తీసుకున్నారు.దీనిపై పార్టీ శ్రేణుల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళు తున్నాయని ఆందోళన చెందుతున్నాయి.అధినేత తీరు మారకపోతే కష్టమని పెదవి విరుస్తున్నాయి.ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి జీవం పోసాయి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గత మార్చిలో జరిగాయి. అధికార పార్టీ అభ్యర్థులను రంగంలోకి దించింది. సర్వశక్తులను ఒడ్డింది. కానీ టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. అప్పటి నుంచే టిడిపికి జవసత్వాలు వచ్చాయి. పార్టీ శ్రేణులు ధైర్యంగా పోరాడడం ప్రారంభించాయి. ఇప్పుడు జగన్ కు అదే ఛాన్స్ వచ్చింది. కృష్ణా- గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక మార్చిలో జరగనుంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధుల అరెస్టును నిరసిస్తూ.. ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించాలని వైసిపి నిర్ణయించింది. అయితే వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలుస్తామని చెబుతున్న జగన్ ముందుగానే అస్త్ర సన్యాసం చేసినట్లు అయిందని వైసీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.ఈనెల 11 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఎన్నో రకాల సమస్యలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని నిర్ణయించుకున్నారు జగన్.ప్రతిపక్ష నేత హోదాఇవ్వకపోవడానికి నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడానికి మాత్రమే జగన్ శాసనసభలో అడుగుపెట్టారు.అప్పటినుంచి రకరకాల కారణాలు చూపుతూ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదు.ఇప్పుడు కూడా అదే మాదిరిగా వ్యవహరించారు.దీంతో జగన్ ఎస్కేప్ అవుతున్నారని.. శాసనసభలో గత అనుభవాల దృష్ట్యా తనకు అవమానాలు ఎదురవుతాయని భావిస్తున్నారని.. అందుకే బహిష్కరిస్తున్నారని అధికార పార్టీ అనుకూల మీడియా ప్రచారం చేస్తోంది. ప్రజల్లోకి సైతం అది బలంగా వెళ్తోంది. వైసీపీ శ్రేణుల్లో ఆందోళనకు అదే కారణం అవుతోంది. అధినేత తీరుపై సొంత పార్టీలోనే ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

# నవంబర్ 30 న సిపిఎం కడప నగర 6 వ మహాసభలు.

బద్వేలు ,సిపిఎం పార్టీ కడప నగరం మహాసభలు నవంబర్ 30వ తేదీన కడప నగరంలోని రామకృష్ణ నగర్ లో జరపాలని పార్టీ నిర్ణయించిందని ఆ పార్టీ నగర కార్యదర్శి రామమోహన్, నగర కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, చంద్రారెడ్డి తెలియజేశారు.శనివారం నాడు కడప నగరంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.సిపిఎం పార్టీ కడప నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద, ప్రజలపై మోపిన భారాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలను నిర్వహించిందని వారన్నారు.చెత్త పన్ను విద్యుత్ ఛార్జీలు, పేదల కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద అనేక పోరాటాలు ఈ కాలంలో చేశామని వారన్నారు.కడప నగరంలో గత ప్రభుత్వ హయాంలో నగర సమగ్ర అభివృద్ధి కోసం 2400 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని గొప్పలు చెబుతున్నా మురికివాడల్లో నివాస ప్రాంతాలు అభివృద్ధి చెందలేదన్నారు.కడప నగరంలో ప్రధాన సర్కిల్స్ అయిన కోటిరెడ్డి సర్కిల్, 7 రోడ్ల సర్కిల్ అభివృద్ధి చేశారు తప్ప నగరంలో విలీనమైన పంచాయతీలలో ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు.బుగ్గవంక సుందరీకరణ కోసం వంకకు ఇరువైపులా రహదారులు పనులు, రక్షణ గోడ ఆగిపోయాయన్నారు.కడప నగరంలో 130 పేదల నివసించే కాలనీలు ఉన్నాయని, ఈ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని వారన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా నిలిచిపోయిందని, వర్షం వస్తే కడప నగరంలోని ప్రధాన రోడ్లన్నీ చెరువులు తలపిస్తున్నాయని వారన్నారు.నగరంలో 60 కోట్ల రూపాయలతో మూడు ప్రాంతాల్లో వరద కాలువలు తీసి బుగ్గ వంకలో కలిపేందుకు ప్లాన్ చేశారని, ఆరు నెలల నుండి ఆ పనులు కొనసాగుతూనే ఉన్నాయని, అది నేటికీ పూర్తి కాలేదని వారన్నారు.కడప నగరంలో విలీనమైన పంచాయతీలలో మౌలిక వసతులు కల్పించడంలో నగర కార్పొరేషన్ పాలక యంత్రాంగం విఫలం చెందిందని తెలిపారు.నగర కార్పొరేషన్ నీటి పన్ను, ఆస్తి పన్ను లాంటి అన్ని రకాల పన్నులు ప్రజల పైన భారాలు వేస్తున్నదని, కార్పొరేషన్ వ్యాపార సంస్థగా మారింది తప్ప నగరంలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలం చెందిందని తెలిపారు.రానున్న కాలంలో కడప నగర సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలను రూపొందించేందుకు సిపిఎం కడప నగర ఆరో మహాసభలు ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు నగరం ప్రజానీకం సహకారాలు అందించాలని తెలిపారు.

# రైతాంగానికి సాగునీరు అందేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**నీటి లభ్యత, సాగునీటి వ్యవస్థ పై సమీక్ష సమావేశం**

బద్వేలురైతులకు సాగునీరు అందించి పంటలు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని బోర్డ్ రూమ్ హాలులో జిల్లాలో నీటి లభ్యత, సాగునీటి పంపిణీ, తాగునీటి సరఫరాపై నీటిపారుదలశాఖ, వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన మ్యాప్ లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రైతులకు అందించే సాగునీటి నిర్వహణ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి రైతులకు మేలు జరిగేలా అన్ని పంటలకు నీరు అందేలా చూడాలన్నారు.జిల్లాలోని భారీ,మధ్య, చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టులలో ఎన్ని టీఎంసీల మేరకు నీటి నిలువ ఉన్నాయని వాటి కింద ఎంత ఆయకట్టు ఉందని సంబంధిత ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో వ్యవసాయ పరిస్థితులు ఖరీఫ్,రబీ సీజన్లో ఏ పంటలు సాగు చేస్తున్నారు.వాటి ఉత్పత్తి, మార్కెటింగ్, స్టాక్ వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవోలు వ్యవసాయ, నీటిపారుదల శాఖలతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించుకుంటూ వారానికి ఒక సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని త్రాగునీటి వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారుఈ సమావేశంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు,ఆర్డీఓలు జాన్ ఇర్విన్,చంద్రమోహన్, సాయి శ్రీ, ఇరిగేషన్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు, గ్రౌండ్ వాటర్ అధికారులు,ఆయా మండల తహాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు

# పోలవరం ప్రాంతవాసులకు కష్టాలే..

ఏలూరు, నవంబర్ 9, ఆ ఊరు దేశం యావత్తు ప్రజలకు తెలుసు.. పర్యాటకులు అక్కడి నుంచి లాంచీలు ఎక్కుతుంటారు. ప్రధాని నుంచి మంత్రుల వరకు అక్కడేం జరుగుతోందని ఆరా తీస్తుంటారు. వారం వారం ముఖ్యమంత్రి కూడా ఆ ఊరు విజిట్ చేస్తుంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు నిరంతరం పర్యటిస్తుంటారు. ఇంత గొప్ప పేరున్న ఆ ఊరు చివరకు ఎటూ కాకుండా పోతుంది. వ్యాపారాల్లేవు. పనులు లేవు. అన్నీ వలసలే. బహుళార్ధ సాధక నీటి ప్రాజెక్టు ఆ ఊరి పేరు మీదే దేశవ్యాప్తంగా సుపరిచితం అయింది. అయితే ఏంటంటారా, పేరు గొప్ప ఊరు దిబ్బ అని అంటున్నారు ఆ ఊరు వాళ్ళు. ఆ ఊరే జాతీయ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మిస్తున్న పోలవరం. పోలవరానికి అభివృద్ధి అందని ద్రాక్ష అయింది.పోలవరం ప్రాజెక్టుతో ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోయాయి. వందలాది ఎకరాలు భూసేకరణలో పోయింది. ఉపాధి కరువై పొట్ట చేత పట్టుకొని వలసలు పోవాల్సిన దుర్భర పరిస్థితులు దాపరించాయి. కూలి పనులు లేక పనులు కోసం పొరుగూళ్లకు పరిగెడుతున్నారు. పూట గడవని గట్టు పరిస్థితులు నెలకొంటున్నాయి. వ్యాపారాలు లేక దుకాణాలన్నీ వెలవెలబోతున్నాయి. ఈ పరిస్థితులకు తోడు ఆకాశాన్నంటుతున్న ధరలతో పేద,మధ్యతరగతి ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. ప్రాజెక్ట్ తో పోలవరం ప్రాంత వాసుల ముఖ చిత్రాలు పూర్తి గా మారిపోతున్నాయి.లక్షలాది ఎకరాలకు సాగునీరు, కోట్లాది మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని ప్రాజెక్టును ప్రజలు స్వాగతించారు. ప్రాజెక్టు పూర్తయి పోలవరం అభివృద్ధి చెందుతుందని కలలుగన్నారు. కానీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు.. సరికదా పోలవరం ప్రాంతవాసుల జీవితాలలో కష్టాలు, కన్నీరు మిగిల్చింది. పోలవరం ప్రాజెక్టుతో ఏజెన్సీ గిరిజన గ్రామాలన్ని ప్రభుత్వం ఖాళీ చేయించింది. వేలాదిగా నిర్వాసితులు పునరావాసాలకు తరలివెళ్లిపోయారు. ఏజెన్సీలోని వందలాది ఎకరాల సాగులో లేకుండా ఉన్నాయి. ఈ ప్రభావం నేరుగా మండల కేంద్రం పోలవరం మీద పడి బతుకులకు భద్రత లేకుండా పోయింది. పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు, పట్టిసీమ ఎత్తిపోతలకు పథకానికి, ప్రాజెక్టులో వచ్చిన వ్యర్ధమైన మట్టిని డంప్ చేయడానికి, నిర్వాసితుల పునరావాస గ్రామాల నిర్మాణానికి వందలాది ఎకరాలను సేకరించింది. దీంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది.వ్యవసాయ కూలీలకు పనులు సరిపడా లేకుండా పోయిందని కుంజం నాగబాబు, పెంటా పోసియ్య, ముళ్ల కేదరి, దేరా భద్రమ్మ, వల్లూరి సూర్యకుమారి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు, గ్రామాలు ఖాళీ చేసి పునరావాస గ్రామాలకు వేలాది మంది తరలిపోవడంతో అన్ని రకాల వ్యాపార దుకాణాలు కొనేవారు లేక వెలవెలబోతున్నాయి. దీనివల్ల వ్యాపారస్తులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని నాళం గాంధీ, మండవల్లి బాబ్జి, బెజవాడ రామకృష్ణ, కోరసిక నాగబాబు, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ పనులు కోసం రాజమండ్రి, కొవ్వూరు,తాడేపల్లిగూడెం, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. రోజువారీ కూలీలు ఇప్పటికే ఊరు విడిచి పెట్టి, పొరుగుళ్ళకు పొట్ట చేత పట్టుకుని వలస పోతున్నారని ప్రజలు వాపోయారు. వారం వారం జరిగే సంత కూడా జనాలు లేక బోసిపోతోంది. ఇప్పటికైనా పాలకులు పోలవరం ప్రజలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వీరి జీవన ప్రమాణాలు పెంచి అభివృద్ధి చెయ్యాలని కోరుకుంటున్నారు.

# తిరుమలలో వైభవంగా పుష్పయాగం.. టన్నుల కొలది వివిధ రకాల పుష్పాలు శ్రీవారికి సమర్పణ



తిరుమల : కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కార్తీకమాసం శ్రవణా నక్షత్రం సందర్భంగా శనివారం నిర్వహించిన పుష్పయాగం తిరుమలలో అత్యంత వైభవంగా జరిగింది. సువాసనలు వెదజల్లే 14 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారికి వేదమంత్రోచ్ఛరణల మధ్య పుష్పార్చన నిర్వహించారు.శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారంలో గల కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం వేడుకగా జరిపారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో అభిషేకం చేపట్టారు. మధ్యాహ్నం 1 గంట నుంచి పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను పట్టు వస్త్రా భరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్పకైంకర్యం చేశారు. పుష్పయాగం సందర్భంగా టీటీడీ పలు ఆర్జిత సేవలను రద్దు చేసింది. నిన్నటి నుంచి సిఫార్సు లేఖలను అనుమతించ లేదు. టీటీడీ అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ అధికారులు, అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# హిందూ ఆలయాలే టార్గెట్‌గా కేటుగాళ్లు


కాకినాడ, నవంబర్ 9, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో హిందూ ఆలయాలే టార్గెట్‌గా కేటుగాళ్లు చెలరేగిపోతున్నారు. ఆలయాల్లో ఉండే బంగారు, వెండి వస్తువులు ఎత్తుకెళుతున్నారు. హుండీలను కూడా వదలడం లేదు. అందులో ఉన్న చిల్లర డబ్బులు పట్టించుకోకుండా కరెన్సీ ఉంటే మాత్రం తస్కరిస్తున్నారు. రెండు నెలల క్రితం అమలాపురం కిమ్స్ వెంకటేశ్వరస్వామి గుడిలో, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని పలు ఆలయాల్లో చోరీలకు పాల్పడిన అంతరాష్ట్ర ముఠాను పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి భారీగా బంగారం, వెండి స్వాదీనం చేసుకున్నారు. అయితే గత వారం రోజులుగా అమలాపురం నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో చోరీలు జరిగాయి. ఆలయాల్లో జరుగుతున్న చోరీలపై పోలీసులు ఫోకస్ పెట్టారు. ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ కేసులపై దర్యాప్తు చేస్తున్న పోలీసులు చోరీకి పాల్పడిన వ్యక్తును పట్టుకునే పనిలో ఉన్నారు. అయితే దొంగతనాలు ఎలా జరిగాయన్న సీసీ కెమెరాల ఫుటేజ్ మాత్రం వెల్లడించలేదు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఆధ్యాత్మికం అగ్ర భాగాన ఉంటుంది. ప్రతీ గ్రామంలోనూ ఆలయాలు ఎక్కువగా ఉంటాయి. గ్రామస్తులు లేదా విరాళాల ద్వారా సమర్పించిన బంగారు, వెండి వస్తువులు కూడా విగ్రహాలకు అలంకరించి ఉండడంతో ఇటీవల కాలంలో కోనసీమలోని ఆలయాలపై అంతరాష్ట్ర దొంగల ముఠా కన్ను పడినట్లు తెలుస్తోంది. జైల్లో ఏర్పడిన పరిచయాల ద్వారా స్థానికంగా ఎవరినైనా కలుపుకుని కోనసీమ జిల్లాలో ఆలయాలే టార్గెట్‌గా చెలరేగి పోతుందా అన్న దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పదుల సంఖ్యలో ఆలయాల్లో దొంగతనాలు మాత్రం స్థానిక ప్రజలను తీవ్ర కలవరానికి గురిచేస్తోంది. అమలాపురంలోని బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఓ మహిళకు చెందిన నగలున్న బ్యాగును లాక్కుని పరారయ్యాలు దుండగులు. పక్కా ప్లాన్ ప్రకారం ముగ్గురు ముఠా సభ్యులు ఆమె వెంట వెళ్లి బ్యాగును లాక్కుని ఉడాయించారు. .కోనసీమ జిల్లాలో ఇటీవల కాలంలో బైక్ దొంగతనాలు పెరిగిపోతున్నాయి. .. ఫోర్క్ లాక్ వేసి ఉన్న బైక్‌లను సైతం మాయం చేస్తున్నారు కేటుగాళ్లు. పార్కింగ్ చేసిన బైక్‌లను వారి సొంత బళ్లులాగానే దర్జాగా బండిపై కూర్చుని మారు తాళాలతో ఎత్తుకెళుతున్నారు. అమలాపురం పట్టణంలోనే ఓ షాపు దగ్గర పార్కు చేసిన బైక్‌ను ఇలానే కొట్టేశారు. ఈ సీసీ కెమెరా పుటేజీ వైరల్ అవుతుంది. ఓడలరేవు బీచ్ వద్ద, అయినవిల్లి, అంతర్వేది, వాడపాలెం ఇలా రద్దీగా ఉంటే ఆలయాల వద్ద పార్కుచేసిన బైక్‌లను అపహరిస్తున్నారు.కోనసీమ జిల్లాలో వరుస దొంగతనాలు ప్రజలను కంటి మీద కునుకులేకుండా చేస్తుండంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా నిందితులను పట్టుకునే పనిలో ఉన్నామని, అయితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## శ్రీశైలంలో కార్తీక దీపాలు వెలిగించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

- - - విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 09-ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలో శనివారం తెల్లవారుజామున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. కార్తీక మాసం కావడంతో ఎంపీ శబరి శ్రీశైలం ఆలయ ప్రాంగాణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీశైలంలోని శనగల బసవన్న ( నంది విగ్రహం ) చెవిలో తమ కోరికలు తెలుపుకుంటే నెరవేరుతాయన్న నమ్మకంతో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధి చెందేలా దీవించాలని శనగల బసవన్న చెవిలో ఎంపీ శబరి చెప్పుకున్నట్లు చెప్పారు. స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం ఆలయ అధికారులు, వేద పండితులు ఆలయ మర్యాదలతో శేష వస్త్రంతో సన్మానం చేసి, స్వామి అమ్మవార్ల పటం, అభిషేకం లడ్డు అందించి ఆశీర్వదించారు.




## ముఖ్యమంత్రి గారికి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా - -



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 09-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ -శ్రీశైలం మధ్య సీ ప్లేన్ సర్వీస్ ప్రయోగాత్మకంగా ప్రారంభించిన సందర్భంగా నంద్యాల జిల్లా శ్రీశైలంనకు విచ్చేసిన ముఖ్యమంత్రి గారికి పాతాళగంగ బోటింగ్ ప్రదేశం వద్ద నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా స్వాగతం పలికారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ని దర్శించుకున్న ఏపీ ఎస్ ఎస్ డి సి ఎల్ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి: -నవంబర్ 8 శనివారం శ్రీశైలం దేవస్థానం నందు శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



## ఏపీలో బీర్ల కొరత

కడప, నవంబర్ 9, ఏపీలో కొత్త ఎక్సైజ్ పాలసీ అందుబాటులోకి వచ్చి చాలా రోజులు అయ్యింది. అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు అన్ని అందుబాటులో లేవనే టాక్ వినిపిస్తోంది. కొన్ని రోజులుగా మద్యం, బీర్లకు కొరత ఏర్పడింది. దీంతో లిక్కర్ ప్రియులు అసంతృప్తిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మద్యం దుకాణాల్లో కొన్ని బ్రాండ్ల మద్యం, బీర్లకు తీవ్ర కొరత ఏర్పడింది. మద్యం వ్యాపారులు ఆర్డర్లు పెడుతున్నా.. కొన్ని బ్రాండ్ల మద్యం, బీర్లు షాపులకు సరఫరా కావడం లేదు. ముఖ్యంగా మద్యం విషయంలో ఇంపీరియల్ బ్లూ (ఐబీ), మెక్ డొవెల్స్ బ్రాండ్లకు కొరత ఉంది. ఇక బీర్ల విషయానికొస్తే.. కింగ్‌ఫిషర్, బడ్‌వైజర్ బీర్ల కొరత తీవ్రంగా ఉందని వ్యాపారులు చెబుతున్నారు. 10 కేసులు ఆర్డర్ పెడితే.. కనీసం ఒక్క కేసు కూడా వచ్చే పరిస్థితి లేదని మద్యం వ్యాపారులు చెబుతున్నారు. ఏపీలో మద్యం షాపుల వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదని వ్యాపారులు అంటున్నారు. వైన్ షాపులను దక్కించుకోవడానికి మద్యం వ్యాపారులు లక్షల్లో వెచ్చించారు. కొన్ని చోట్ల ఎంతో కష్టపడి షాపులను ఏర్పాటు చేసుకున్నారు. కానీ.. ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగడం లేదు. దీంతో ఆఫర్లు ప్రకటిస్తూ.. మందుబాబులను ఆకర్షిస్తున్నారు. ఎలాగైన మద్యం అమ్మకాలు పెంచుకోవాలని చూస్తున్నారు. ఆఫర్లు ప్రకటించాక అమ్మకాలు కాస్త పెరిగినట్టు తెలుస్తోంది. అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిస్తున్నాయి.

# రాష్ట్ర పర్యాటక రంగంలో అద్భుతం

--సీఎం చంద్రబాబు నాయుడు



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 09-దేశంలోనే తొలిసారి సీ ప్లేన్ పర్యాటకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలానికి సీప్లేన్ లో ప్రయాణించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర విమానయ శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఏపీలో తొలిసారి సీప్లేన్ సేవలు ప్రారంభం. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో... శ్రీశైలం పాతాళ గంగలో సీ ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ మరియు ఎఫ్ఐసీసీఐ పార్ట్నర్స్ గా ఉన్నారు. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "సీ ప్లేన్" ప్రారంభించి కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి అందులో ప్రయాణించి శ్రీశైలానికి విచ్చేశారు. శ్రీశైలం పాతాళగంగలో సురక్షితంగా "సీ ప్లేన్" ల్యాండ్ అయ్యింది. ఈ అద్భుత ఆవిష్కరణ వీక్షించిన పాతాళగంగ లోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తమ హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితా రెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పాతాళగంగ నుంచి రోప్ వే లో శ్రీశైలం చేరుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికై సీపీఎం ప్రజా పోరు ను జయప్రదం చేయండి..

సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ పిలుపు



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-నవంబర్ 8 రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్ కోయిలకొండ నాగరాజు డిమాండ్ చేశారు శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం పార్టీ ఆఫీస్ నందు సీపీఎం ప్రజా పోరు పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం ప్రజా పోరు పోస్టర్ ఆవిష్కరణను ఉద్దేశించి సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శులు నక్కి శ్రీకాంత్, కోయలకొండ నాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడుతుంది అందుకే సిపిఎం పార్టీగా ప్రజల సమస్యలపై నవంబర్ 8 నుంచి 14వ తేదీ వరకు ప్రజా పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు మేం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలే పెంచము అని అన్నారు కానీ ఇప్పుడు 18 వేల కోట్ల రూపాయలు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతున్నాడు, దీనికి సమాధానం చెప్పాల చంద్రబాబు నాయుడు ఇది మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు, అలాగే ఉచిత ఇసుకను అమలు చేస్తానని చెప్పిన బాబు అధికారంలో కొచ్చి ఐదు నెలలు అవుతున్న రాష్ట్రంలో ఎక్కడ కూడా ఉచిత ఇసుక పథకం అమలు జరగడం లేదు, అలాగే మేము అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామన్నారు ఇది ఇంతవరకు అమలు జరగడం లేదు, అదేవిధంగా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు ఇది ఇంతవరకు అమలు కాలేదు, నిరుద్యోగ భృతి ప్రతి ఒక్కరికి 3000 వేలు అందజేస్తామన్నారు ఈరోజు నిరుద్యోగ భృతి గురించి మాట్లాడే దాఖలు ఎక్కడ కనబడడం లేదు, అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపుతామన్నారు దీని గురించి కూడా మాట్లాడడం లేదు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మహిళల పైన మైనార్టీల పైన, దళితుల పైన, చిన్నారుల పైన అత్యాచారాలు జరుగుతున్నాయి వీటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని వారన్నారు. పోలవరం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తామో చెప్పడం లేదు పోలవరం నిర్వాసితులకు పరిహారం ఇస్తామన్నారు దీని గురించి కూడా మాట్లాడడం లేదు అదేవిధంగా రాజ్యాంగ వ్యతిరేక జమిలి ఎన్నికలకు టిడిపి ప్రభుత్వం కూటమి వత్తాసు పలుకుతుంది, ఇన్ని సమస్యలు రాష్ట్రంలో ఉన్నాయి సమస్యల తో ప్రజలు అనేక రకాలు ఇబ్బందులు పడుతుంటే ప్రతిపక్షంలో ఉన్న జగన్ ప్రభుత్వం చూస్తూ ఊరుకుంది, అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ప్రజల సమస్యలను పక్కనపెట్టి ప్రజల పైన పన్నులు ఎట్లా వేయాలా, ప్రజల నుండి ఎలా దోచుకోవాలా అని ఆలోచిస్తుంది అందుకే సిపిఎం పార్టీగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలు అమలుకై సిపిఎం పార్టీ ప్రజా పోరుకు సిద్ధమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొండయ్య, శివరాం, నాగమద్దయ్య, చిన్న రహిమాన్, భోగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వానిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలి..




.విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి: -నవంబర్ 8 ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల, కళాశాలపై చర్యలు తీసుకోవాలి అని ఎన్ ఎస్ యు ఐ తెలుగు విజయ్ కుమార్ డిమాండ్ చేశారుప్రభుత్వ సెలవు దినాలలో కూడా తరగతులను నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై చర్య తీసుకోవాలి వారి కోరారు దీనివల్ల విద్యార్థులు ఒత్తిళ్లకు లోనై చెడుదోవ పడుతున్నారు.. తల్లిదండ్రులు వారి సమయాన్ని పిల్లకు కేటాయించకపోవడమే దీనికి కారణం అన్నారుడోన్ లోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో మరియు కళాశాలలో తమకు ఇష్టం వచ్చిన విధంగా, ప్రభుత్వాలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ నిబంధనలను, ప్రభుత్వ అధికారుల ఆదేశాలను ఏమాత్రం పాటించకుండా వారికి నచ్చిన విధంగా వ్యవహరించడం ప్రభుత్వ అధికారుల వైఫల్యమే కారణమని ఆయన అన్నారు. డోన్ లోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల వారి జీవితాల పట్ల ఇటువంటి చిత్తశుద్ధి లేకోకుండా, వారి ఆరోగ్యాల పట్ల ఏమాత్రం ఆలోచనలు చేయకుండా కేవలం వారు చెప్పినట్లు జరగాలని ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని, విద్యార్థుల చట్టాలను పాటించకుండా విద్యార్థుల హక్కులను కాల రాస్తున్నారని, అయితే విద్యార్థుల హక్కులను కాపాడవలసిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలలో ఎన్నో అనుమానాలు తలెత్తుతున్నాయని , అయితే ఇప్పటికైనా విద్యాధికారులు ఇటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై వారు చేస్తున్న అధిక ఫీజు దోపిడీపై , విద్యార్థులపై శారీరకంగా మానసికంగా వేధిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించకుండా చూడాలని విద్యార్థుల చట్టాలను కాపాడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జగన్, మధు, నవీన్ ,కార్తీక్, హర్ష, రవి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున దర్శనం చేసుకున్న సీఎం---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 09-ద్వాదశాలలో రెండవ జ్యోతిర్లింగం... ఆరవ అష్టాదశ శక్తిపీఠం... ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం శనివారం మధ్యాహ్నం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు. ఆలయ సంప్రదాయం ప్రకారం... రాష్ట్ర ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం ఆలయంలోకి తీసుకువెళ్లిన అర్చకులు, అధికారులు. ఆలయంలో ప్రథమంగా రత్నగర్భ గణపతిని దర్శించుకున్న ముఖ్యమంత్రిఅనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి మరియు మంత్రులు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ముఖ్యమంత్రికి వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైసీపీ వీడి బిజెపి లో చేరిక---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 09-వైసీపీ పార్టీ నుండి బిజెపిలో చేరిన సంజామల మండల అక్కంపల్లి గ్రామ నాయకులు దుగ్గిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి వారి సహచరులు శనివారం సంజామల మండల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం కృషి చేస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీలో సంజామాల మండలం నాయకులు చేరడం చాలా సంతోషకరమన్నారు. ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా సంజామలా మండల నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిన్నయ్య యాదవ్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగన్న జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శివరాం రెడ్డి బనగానపల్లె మండల నాయకులు తెలుగు శ్రీరాములు పాల్గొన్నారు. దుగ్గిరెడ్డి నాగేశ్వరరెడ్డి తో పాటు కప్పేట లింగేశ్వర్ రెడ్డి .బి సురేం ద్రారెడ్డి కె .దివాకర్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి నాగదాసు చౌడయ్య మైసూరా రెడ్డి సునీల్ కుమారు గౌరీ శంకర్ రామసుబ్బయ్య మోహన్ తదితరులు బిజెపి పార్టీ లో చేరారు .

## తిరుపతిలో 32 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్

తిరుపతి, నవంబర్ 9, ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్ అందుబాటులోకి రానుంది. ఈ దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. 32 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం దిశగా అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( శాప్) చైర్మన్ అనిమేని రవి నాయుడు, తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం టీడీపీ అధ్యక్షుడు నర్సింహ యాదవ్‌తో కలిసి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిశారు. సరికొత్త ప్రణాళికలతో రాష్ట్రంలో క్రీడా నైపుణ్యాభివృద్ధి కోసం నూతన క్రీడా పాలసీ తెచ్చినట్లు వివరించారు. ఇటీవలే సీఎం చంద్రబాబు నాయుడు ఆమోదించిన నూతన క్రీడా పాలసీలోని పలు అంశాలపై చర్చించారు. అలాగే తిరుపతి జిల్లాలో ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంపై ఈ సమావేశంలోనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ కాంప్లెక్స్ నిర్మాణం కోసం అవసరమయ్యే 32 ఎకరాల భూ సేకరణకు సహకారం అందించాల్సిందిగా శాప్ చైర్మన్ రవి నాయుడు.. తిరుపతి జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే స్మార్ట్ సిటీ నిధుల సాయంతో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ పునరుద్ధరణ పనులకు సహకరించాల్సిందిగా కోరారు. అలాగే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధులతో శ్రీకాళహస్తి స్పోర్ట్స్ కాంప్లెక్స్ చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మాణంపైనా చర్చించారు. జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపైనా చర్చించినట్లు తెలిసింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190